జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 28-1-2026 పేజీలు : 17

# మోగిన మున్సిపల్ నగారా




- మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నేటినుండి నుంచి నామినేషన్లు
- ఫిబ్రవరి 11న పోలింగ్ -- 13న కౌంటింగ్
- రాజకీయ వేడి పెంచనున్న మున్సిపల్ సమరం

కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ విడుదలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేటి నుండి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. జనవరి 31తో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) నిర్వహించనున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లు,చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులు,జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులు,హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది.నామినేషన్ల ఏర్పాట్లపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ పరిశీలనజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

మిగతా 8లో...

## కాకతీయ కెనాల్‌లో ఒకే రోజు రెండు మృతదేహాలు లభ్యం

7 లో..





## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కొలిపక శ్రీనివాస్

'సింహం' గుర్తుతో పోటీ -- కల్వకుంట్ల కవిత ప్రకటన

10



# వేములవాడ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం





**వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి):**
వేములవాడ,పట్టణంలోమంగళవారం,రోజునవేములవాడ,పట్టణ, మునిసిపల్ఎన్నికల,విజయ,సంకల్పసమావేశం,జరిగింది. ఇట్టికార్యక్రమంనకు,ముఖ్యఅతిథిగామాజీమంత్రి,రాజన్నసిరిసిల్లజిల్లా,మున్సిపల్,బి.జె.పి.ఎన్నిక ల, కన్వీనర్,ఇనుగాల.పెద్దిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్,కుమ్మరిశంకర్,బండ.మల్లేశం,రేగుల.మల్లికార్జున్,చంటి. మహేష్ ,సిరికొండ.శ్రీనివాస్, లింగంపల్లి.శంకర్, బీజేపీ పార్టీఅభ్యర్థులు,నాయకులు,కార్యకర్తలు,మహిళలు,పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు పత్రాలు

**చొప్పదండి ,జనవరి 27 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణ కేంద్రం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు చొప్పదండి పట్టణం లో అర్హులైన 168 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పత్రాలను మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆద్వర్యం లో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే



అశోక్,నాయకులువొళ్ళలకృష్ణహరి,మునిగాలచందు,నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధ తిరుపతిని గెలిపిస్తే 13వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తాం

**పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ జనవరి 27 ( ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతిని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తే, 13వ వార్డును మరింత సమగ్రంగా అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు.సోమవారం 13వ వార్డులో వివిధ నూతన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేస్తూ ప్రతి వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని అన్నారు.13వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిద్ధ తిరుపతికి అండగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సిద్ధ తిరుపతి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సిద్ధ తిరుపతి తండ్రి సిద్ధ కనకయ్యతో తనకు ఎంతో కాలంగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, అదే సేవాభావాన్ని కుమారుడు సిద్ధ తిరుపతి కూడా కొనసాగిస్తాడని తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే సుల్తానాబాద్ పట్టణానికి మరింత నిధులు తీసుకొచ్చి అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. 13వ వార్డు ప్రజలు ఆలోచించి ఓటు వేసి సిద్ధ తిరుపతిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో సత్యసాయి ప్రచారం రథానికి స్వాగతం పలికిన భక్తులు

**ఎల్లారెడ్డిపేట జనవరి 27 (ప్రజా జ్యోతి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి సత్యసాయి సేవ ప్రచార రథం తిమ్మాపూర్ భక్తులకు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు .పుట్టపర్తి సత్యసాయి సేవాసమితి వారిచే వంద సంవత్సరాలు జయంతి భాగంగా గంభీరావుపేట్ ఎల్లారెడ్డిపేట సిరిసిల్ల తంగళ్ళపల్లి మీదుగా ప్రతి





గ్రామంలో భక్తులకు ప్రచారం నిర్వహిస్తున్నారు.
దానిలోభాగంగా ఎల్లారెడ్డిపేట ముఖద్వారం తిమ్మాపూర్ వద్ద స్వాగతం పలికినట్టు తిమ్మాపూర్ హనుమాన్ భక్త సేవా సమితి గ్రామ సర్పంచ్ సుభాష్ ఉపసర్పంచి దేవేందర్ వార్డు సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు.
వారికి సత్యసాయి ఫోటోలు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## సుల్తానాబాద్‌లో ఫిబ్రవరి 2,3న సీఎం కప్ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్,జనవరి 27 (ప్రజా జ్యోతి):**
ఈ నెల 28 నుంచి 30 తేదీల వరకు నిర్వహించాల్సిన మున్సిపాలిటీ,మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు మండల విద్యాశాఖ అధికారి రాజయ్య తెలిపారు. వాయిదా పడిన ఈ క్రీడా పోటీలను ఫిబ్రవరి 2, 3 తేదీలలో మున్సిపాలిటీ, మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సీఎం కప్ క్రీడా పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, ఫిజికల్ డైరెక్టర్స్ ప్రసాద్, ఆసియా, సంధ్య, శ్రీవాణి, సరోజ, వెంకటేష్, సత్యం, శివ, అజ్జు పాల్గొన్నారు.

## శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో డా.జాఫర్ కు సన్మానం

**కరీంనగర్‌టౌన్,జనవరి27 (ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయం



ఆర్ట్స్ కళాశాలలో నేడు విశ్వవిద్యాలయ కళాశాల అభివృద్ధి మండలి (సి.డి.సి) డీన్ గా (విద్యాపీఠాధిపతి) ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్న డా. జాఫర్ ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. కె పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ డా. అబ్రరూల్ బాకీ, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఉపకులపతి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తానని విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలను ఒక తాటిపైకి తీసుకువచ్చి విద్యప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఇంతకుముందు జాఫర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ గా, విశ్వవిద్యాలయ చీఫ్ వార్డెన్ గా, జాతీయ సేవా పథకం సమన్వయకర్తగా, పరీక్షల నియంత్రణ అధికారిగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్గాపనిచేయగా, ప్రస్తుతం డైరెక్టేట్ ఆఫ్ అడ్మిషన్స్ సంచాలకులుగా, పరిశోధన అభివృద్ధి కేంద్ర సంచాలకులుగా వ్యవహరిస్తున్నారు, 2020లో ఆయన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును 2024 లో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందారు. తన పరిశోధనలో ఆయన దాదాపు 6 గ్రంథాలను రాయగా, దాదాపు 35 పరిశోధన పత్రాలను వివిధ కార్యశాలలలో,సదస్సులలో, జర్నల్స్ లో ప్రచురించి, పత్ర సమర్పణ చేశారు. ఉర్దూ విభాగాధిపతిగా అంతర్జాతీయ సదస్సును కూడా నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి).**
వేములవాడ,పట్టణం,కొనయ్యపల్లి, 13వవార్డు, పరిధిలో దాదాపు 300 మందితో బిజెపి పార్టీలో చేరిన శ్రీలత,సుదర్శన్ కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిగూటికిచేరినారు.కండువాకప్పిపార్టీలోకి,ఆహ్వానించిన,జిల్లాఅధ్యక్షులురెడ్డబోయిన.గోపి.ఇట్టి కార్యక్రమంలోవేములవాడ, కాంస్టెన్సీ ఇంచార్జి, వికాస్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా, బీజేపీ ఎన్నికల కన్వీనర్ పెద్దిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు, రాపెల్లి. శ్రీధర్,బీజేపీ, సీనియర్, నాయకులు,అల్లాడి.రమేష్,బండా.మల్లేశం,కొనయ్యపల్లిగ్రామప్రజలు,పాలుగోన్నారు..

# పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**శంకరపట్నం, జనవరి 27 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సర్పంచ్‌కు జెండా ఎగరవేయనివ్వకుండా అడ్డుకొని, తానే జెండా ఎగరవేసిన పంచాయతీ కార్యదర్శి సరితపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మెట్పల్లి గ్రామ సర్పంచ్ కొయ్యడ కొమురయ్య తెలిపారు. జనవరి 26న గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, గ్రామ సర్పంచ్ అయిన తనను జెండా ఎగరవేయకుండా అడ్డుకొని, పంచాయతీ కార్యదర్శి సరిత తానే జాతీయ జెండాను ఎగరవేసి గ్రామ ప్రజల ముందు తనను అవమానపరిచారని సర్పంచ్ ఆరోపించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులే జెండా ఎగరవేస్తున్నారని చెప్పినప్పటికీ ఆమె వినకపోవడం దుర్మార్గమని తెలిపారు. అంతేకాకుండా సూర్యాస్తమయం కాకముందే మధ్యాహ్నం సమయంలోనే జాతీయ జెండాను దింపివేయడం ద్వారా జాతీయ జెండాకు అవమానం జరిగిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, సర్పంచ్‌గా తన మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన పంచాయతీ కార్యదర్శి సరితపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌ను అవమానించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్‌తో పాటు నాయకులు మాందాడి జగ్గారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, బోడ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం
## పశుపోషకులులకు అవగాహన

**బీర్‌పూర్, జనవరి 27 (ప్రజా జ్యోతి):** గ్రామంలోని పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ



శిబిరంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స మరియు టీకాలు అందించారు. శిబిరంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పశువుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు తమ పశువుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి, ఉపసర్పంచ్ కుదిమేత గంగారం ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు. వారితో పాటు వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ చిక్రం భీము, గ్రామానికి చెందిన తోడసం గంగు, చక్రం దిలీప్, చిక్రం సురేందర్, గణేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. పశువులకు టీకాలు వేయడంలో మరియు మందుల పంపిణీలో గోపాల మిత్రులు అరుణ్ కుమార్, భూమేష్ క్రియాశీలకంగా వ్యవహరించి రైతులకు సహకరించారు. గ్రామ పశుపోషకులు హాజరై ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. తమ పశువుల ముంగిటకే వచ్చి ఉచిత వైద్యం అందించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# గొల్లపల్లిలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

బహుమతి ప్రధానం చేసిన మాజీ టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు క్రికెట్ ను నిర్వహించిన గ్రామ యువకులు తీగల ప్రకాష్ నిర్వహించడం జరిగింది . ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో మొదటి బహుమతిగా 20000 రూపాయలు మరియు కప్పు బహుమతిగా పదివేల రూపాయలు మరియు కప్పు పంపిణీ జరిగింది. ఈరోజు మ్యాచ్లో ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన రాజన్న సిరిసిల్ల రాజన్న వేములవాడ 11 వారు విన్నర్గా ,గొల్లపెల్లి టీం రన్నర్గా నిలవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టెస్కా అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు హాజరై బహుమతి ప్రధానం చేయడం చేశారు. ఈ సందర్భంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆడాలని రాబోయే రోజుల్లో గొల్లపెల్లి మరియు ఇతర గ్రామాల యువకులకు వాలీబాల్ గాని ఇంకా ఏ ఇతర ఆటల విషయంలో తన వంతు పూర్తిస్థాయి సహాయ సహకార అందిస్తారని యువకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ ఉప సర్పంచ్ మనమ్మ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మాటి



నరసయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ సవేరా బేగం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ శ్రీనివాస్ గౌడ్, ప్రకాష్ మర్రి శ్రీనివాసరెడ్డి ,మహదేవ్ ,తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ పేరుతో జర్నలిస్టుల గొంతు నొక్కే యత్నం
## -పత్రిక స్వేచ్ఛకు ముప్పు - డా. మార్షల్ దుర్గం నగేష్

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి 27:** అక్రిడేషన్ పేరుతో జర్నలిస్టుల హక్కులను కట్టడి చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ఇది పత్రిక స్వేచ్ఛను హరించే ప్రమాదకర చర్యగా మారుతోందని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా విమర్శించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా అనే భావనను రుద్దడం రాజ్యాంగ విరుద్ధమని డా. నగేష్ స్పష్టం చేశారు. అక్రిడేషన్ ఉన్నా లేకపోయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేసే హక్కు, రాసే హక్కు, మాట్లాడే హక్కు ప్రతి జర్నలిస్టుకూ రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. జర్నలిస్టు హోదాను ఒక కార్డుతో ముడిపెట్టడం ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించడమేనని అన్నారు. వాహనాలపై 'ప్రెస్' అనే పదాన్ని నిషేధించడం జర్నలిస్టులను రోడ్లపై అవమానించడమేనని



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా జర్నలిస్టులపై కుట్రపూరిత చర్యగా మారి, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఉత్తర్వులు జర్నలిస్టులపై అనవసరమైన మానసిక ఒత్తిడిని పెంచేవిగా ఉన్నాయని తెలిపారు. అక్రిడేషన్ అనేది ప్రభుత్వ సౌకర్యార్థం జారీ చేసే పాలన పత్రం మాత్రమే కానీ జర్నలిస్టుల హోదాకు ప్రమాణం కాదని డా. నగేష్ స్పష్టం చేశారు. 'ప్రెస్' అనేది ఒక వృత్తి అని, అది ప్రభుత్వ అనుమతిపై ఆధారపడేది కాదని చెప్పారు. ఈ జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే ఏ చర్యనైనా ప్రజాస్వామ్య శక్తులు సహించవని హెచ్చరించారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించే నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డా. మార్షల్ దుర్గం నగేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# ఒక కోటి వ్యయంతో సమ్మక్క-సారలమ్మ జాతర రోడ్డు పూర్తి
## ఎమ్మెల్యే విజయరమణారావుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ

**సుల్తానాబాద్ జనవరి 27 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్--కొదురుపాక గ్రామాల నుంచి సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే ప్రధాన రహదారిని ఒక కోటి రూపాయల వ్యయంతో ఇటీవల పూర్తి చేయడంతో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు. కమాన్ నుంచి జాతర ప్రాంగణం వరకు ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ మాట్లాడుతూ, గత ఎన్నో సంవత్సరాలుగా ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని ఉండటంతో సమ్మక్క--సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా జాతర సమయంలో వేలాదిమంది భక్తులు రాకపోకలు సాగించాల్సి వచ్చేదని, రహదారి దుస్థితి కారణంగా ప్రమాదాలు సైతం చోటుచేసుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలతో సమన్వయం సాధించి ఒక కోటి రూపాయల నిధులు మంజూరు చేయించి, వేగవంతంగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయించారని ఆయన ప్రశంసించారు. ఈ రహదారి నిర్మాణంతో భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణం లభించడమే కాకుండా, నారాయణపూర్, కొదురుపాక గ్రామాల అభివృద్ధికి కూడా గణనీయమైన ప్రోత్సాహం లభించిందన్నారు. రోడ్డు పూర్తికావడంతో



ఇకపై సమ్మక్క--సారలమ్మ జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అవరోధాలు లేకుండా సులభంగా చేరుకోగలరని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అంతేకాక గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, స్థానిక రైతులు, వ్యాపారులకు కూడా ఈ రహదారి ఎంతో ప్రయోజనకరంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావు నాయకత్వంలో రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు.

# ఆదరించండి -ఆశీర్వదించండి

## -రంగంపల్లి 10వ వార్డు అభివృద్ధికై బిఆర్ఎస్ అభ్యర్థి- కేడం వెంకట వరలక్ష్మి--కిషోర్ జోరుగా ప్రచారం



పెద్దపల్లి జనవరి 27 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి పదో వార్డును సర్వతోముఖాభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు కేడం వెంకట వరలక్ష్మి--కిషోర్‌లు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఆదరించి, ఆశీర్వదించి తమను గెలిపించాలని అభ్యర్థులు కోరారు. పదో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తూ అభ్యర్థులు ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కేడం వెంకట వరలక్ష్మి కిషోర్ మాట్లాడుతూ... "ప్రజలే మా బలం. ప్రజల సమస్యలే మా అజెండా. మమ్మల్ని గెలిపిస్తే రంగంపల్లి పదో వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా తీర్చిదిద్దుతాం. ప్రతి కాలనీలో అవసరమైన సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా తమ తండ్రి రామస్వామి, తల్లి మీరాబాయి కే.ఎన్. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తూ, అనేక కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రజలతో ఉన్న సన్నిహిత అనుబంధం, సేవాభావం తమ రాజకీయ ప్రయాణానికి బలమని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా సేవలందిస్తామని హామీ ఇచ్చారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల టౌన్, జనవరి27,(ప్రజాజ్యోతి): దక్షిణభారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన ఉపాధ్యాయుని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 2026 జనవరి 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయబోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు, యాళ్ళ అమర్నాథ్



రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం, రాపర్తి నరసయ్య, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

# పాలితం సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు

## అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం




పెద్దపల్లి ప్రతినిధి,,జనవరి 27:(ప్రజాజ్యోతి): పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్య గౌడ్?పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా,ప్రశ్నించిన గ్రామస్తులపై తిరిగి అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్?లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మరియు పాలితం గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించి అసలు నిజాలను వెల్లడించారు. గ్రామ సర్పంచ్ రాజయ్య గౌడ్ దొంగలకు సపోర్ట్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైందన్నారు. ఈ క్రమంలో నరేష్ భార్య అరుణ,గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్?ను ఉద్దేశించి నడిరోడ్డుపై బూతులు తిడుతూ,అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా తప్పుబట్టారు. సర్పంచ్?ను అలా దూషించడం పద్ధతి కాదని ప్రశ్నించడానికి గ్రామస్తులు ఆమె ఇంటికి వెళ్లగా,అరుణ మరియు నరేష్ కుటుంబం దీనిని కుల దూషణగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని గ్రామస్తులు తెలిపారు. తమపై గొడవకు వచ్చారని ఆరోపిస్తూ,సర్పంచ్ తోపాటు గ్రామస్తులందరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ రాజకీయ కక్షలతో గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసుల పేరుతో భయపెట్టడం చట్టాన్నిదుర్వినియోగం చేయడమేనని మండిపడ్డారు. సర్పంచ్?ను దూషించిన వారు క్షమాపణ చెప్పాల్సింది పోయి,కుల రంగు పులమడం రాజ్యాంగబద్ధమైన చట్టాలను కించపరచడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోపాలితం గ్రామప్రజలుజంజర్ల మల్లిక,రెడ్డిమల్ల లక్ష్మి,సటు సౌందర్య,జంజర్ల లక్ష్మి,కొప్పుల సంపత్,కొప్పుల ఆదర్శ్,మామిడిపల్లి రవి, ఈదునూరి శ్రీనివాస్,జంజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# శిక్షణ టీచర్లకు ఈఎల్సి మంజూరు చేయాలి

## -జిల్లా విద్యాధికారి కి తపస్ నేతల వినతి పత్రం అందచేత



జగిత్యాల టౌన్, జనవరి 27,(ప్రజాజ్యోతి):ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో పాల్గొన్న వారికి ఈఎల్సి మంజూరు చేయాలనీ తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు కోరారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారికి తపస్ నేతలు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు, రాజేష్ లు మాట్లాడుతూ 2025 వేసవి సెలవుల్లో ప్రభుత్వం జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించిందని వారు తెలిపారు. అయితే శిక్షణలో పాల్గొన్న టీచర్లందరికి ఈఎల్సి మంజూరు చేయాలనీ, ఇట్టి విషయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేయాలనీ తపస్ నేతలు డీఈఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు రఘునందన్, రజినీకాంత్ లు తదితరులు పాలుగొన్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

## - డీఆర్డీఏ రఘువరన్



కథలాపూర్, జనవరి 27(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్డీఓ రఘువరన్ సూచించారు. కథలాపూర్ మండలం చింతకుంట, భూషణ్రావు పేట, సిరికొండ గ్రామాల్లో మంగళవారం పర్యటించి ఉపాధి హామీ పనుల నిర్వహణ, వన వనర్సరీలను సందర్శించి పనుల పురోగతి, నాణ్యత, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని ఉపాధిహామీ పనులు గ్రామాభివృద్ధికి కీలకమని లక్ష్యాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపట్టిన పనుల వల్ల ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా చూడాలని, ఉపాధిహామీ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వన నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సిరికొండలో ఈత వనాన్ని సందర్శించి మొక్కలను నాటారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపిడిఓ శంకర్, ఏ.పి.ఓ కొమురయ్య, సర్పంచులు బద్దం మహేందర్ రెడ్డి, నాగం భూమయ్య, ముదాం రవి, ఉపసర్పంచ్ చిట్యారి మల్లయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు దివ్య, గఫూర్, నర్సారెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించండి

## - జీఎంను కోరిన నాగేపల్లి సర్పంచ్ దివ్య సుధాకర్ యాదవ్



రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామ అభివృద్ధికి సింగరేణి సంస్థ తమ వంతు సహకారం అందించాలని నాగేపల్లి గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ మంగళవారం ఆర్జీ-3 జీఎంకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి అవసరాలు, స్థానికుల సమస్యలను వినతి పత్రం ద్వారా జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్జీ-3 జీఎం మధుసూదన్?ను సర్పంచ్ దివ్య సుధాకర్ శాలువాతో సన్మానించారు. నాగేపల్లి సింగరేణి ప్రభావిత గ్రామమని పేర్కొంటూ, ఆర్జీ--3 ఏరియా పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే గ్రామంలోని మహిళలు స్వయం ఉపాధి పొందేలా సింగరేణి సేవా సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు, బ్యూటీ పార్లర్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామంలో సోలార్ లైట్లు, హైమాక్స్ లైట్ల ఏర్పాటు చేయాలని, అలాగే గృహ నిర్మాణాలకు అవసరమైన ఓబి మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అందించాలని సర్పంచ్ జీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలు, కొండవేన ప్రభాకర్, కొండవేన సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కండే మల్లయ్య నేత్రదానం మానవత్వానికి నిదర్శనం

### - రెండు కళ్లతో రెండు జీవితాలకు వెలుగు

**రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :** రత్నపూర్ గ్రామానికి చెందిన కండే మల్లయ్య గారు శుక్రవారం పరమపదించారు. ఈ విషాద సమయంలోనూ వారి కుటుంబ సభ్యులు మానవత్వానికి అద్దం పట్టే గొప్ప నిర్ణయం తీసుకుని నేత్రదానం చేయడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారు. మృతుడి భార్య గట్టమ్మ, కుమారులు గట్టయ్య, పోచం, రవి కుటుంబ సభ్యుల సమ్మతితో నేత్రదానం చేయడానికి ముందుకు రావడం పలువురిని చలింపజేసింది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డిని సంప్రదించగా, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాశయ ఫౌండేషన్ సహకారంతో నేత్రదానం కార్యక్రమాన్ని తక్షణమే ఏర్పాటు చేశారు. క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్?స్టిట్యూట్?కు చెందిన టెక్నీషియన్ ప్రదీప్ కుమార్ నేత్రదాన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ, నేత్రదానం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఒకరి మరణం ద్వారా మరెన్నో జీవితాలకు వెలుగు నింపవచ్చని పేర్కొన్నారు. తీవ్ర దుఃఖంలోనూ ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న కండే మల్లయ్య కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శమని వారు కొనియాడారు. నేత్రదానం వంటి మహత్తర సేవకు మద్దతు ప్రకటించారు. నేత్రదానం ద్వారా కండే మల్లయ్య గారు శరీరంగా లేనప్పటికీ, చూపు లేని జీవితాలకు వెలుగై శాశ్వతంగా నిలిచారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి, ఆరెల్లి కొమురయ్య, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ గణపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవినాష్ ముక్కెర, బండారి సదానందం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలి

### - వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్,జనవరి 27 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం 31వ డివిజన్ ఖాన్‌పురాలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావుకు మైనార్టీలంటే ప్రత్యేక అభిమానం ఉండేదని గుర్తు చేశారు. ఢిల్లీ కేంద్రంగా ఉన్న బీజేపీ గల్లీ సమస్యలు పరిష్కరించలేదని విమర్శిస్తూ, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పరిష్కారం చూపుతుందన్నారు. మైనార్టీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 27:(ప్రజాజ్యోతి):**
పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు సదయ్య గౌడ్ నాలుగు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉష మంగళవారం అప్పన్నపేట గ్రామానికివెళ్లిసదయ్యగౌడ్‌కుటుంబాన్నిపరామర్శించారు. మృతుడి భార్యకవిత,కుమారులు సందీప్,శ్రీనాథ్‌లను ఆమె ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు. ఒక పేద గీత కార్మిక కుటుంబానికి జరిగిన ఈ నష్టం పూడ్చలేనిదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుల వృత్తినే నమ్ముకుని జీవించే గౌడ సోదరులకు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో రక్షణ మరియు బీమా సౌకర్యాలు అందాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. బాధితుడి కుటుంబానికి బీసీ జేఏసీ అన్ని విధాలా అండగా ఉంటుందని



ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొబ్బిలి లింగయ్యగౌడ్,మిట్టపల్లిశ్రీహరి,లక్మన్,రాజేశం,రాములు,ఎల్లేష్,కొండిసతీష్, మెరుగు సాగర్,కన్నం శ్రావణ్,తదితరులుపాల్గొన్నారు.

# బహుజన రాజ్య స్థాపనతోనే అణగారిన వర్గాలకు న్యాయం

### -జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య-బహుజనుల గోస కరపత్రం ఆవిష్కరణ

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 27:(ప్రజా జ్యోతి):**
స్వతంత్ర భారతంలో 78 ఏళ్లు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని,వారి సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 78 ఏళ్ల బహుజనుల గోస కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని ప్రకటించారు. జిల్లాలోని అన్నిస్థానాల్లోపార్టీఅభ్యర్థులను బరిలోకి దించుతున్నామని,ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్,ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా



ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ఈ.సి.సభ్యులు బొంకురి రమేష్,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య,రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,ఇంచార్జ్ జింక ఉదయ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి సరఫరా చేయండి

### - సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :**
తాగునీటి సరఫరా విషయంలో లక్ష్మీ నగర్ ప్లాట్లలోని 650 ఇంటి స్థలాలతో పాటు నూతన లద్నాపూర్ ఫ్లాట్స్?లోని 550 ఇంటి స్థలాలను కలుపుకొని, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తయారుచేయాలని కోరారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఆర్షణపల్లి. సాయినిత్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. సింగరేణి యాజమాన్యం రూ కోటి పది లక్షలతో నిర్మించిన ఐదు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ వృధాగా ఉంటుందని సర్పంచ్ పల్లె



ప్రతిమా పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తాగునీటి ఎద్దడి తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# 28 నా ముంజంపల్లికి టీపీసీసీ చీఫ్

**తిమ్మాపూర్‌జనవరి27(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగానే మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమం పాల్గొంటారని



టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

# కోరుటపల్లి సమ్మక్క సారలమ్మ జాతర "వివాదం"

**- తాసిల్దార్ వద్దకు చేరిన పంచాయతీ - వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ గ్రామస్తులు**

**- గౌడ సంఘం వర్సెస్ గ్రామస్తుల మధ్య వివాదం**

**- ఎస్సైరాజు,తాసిల్దార్ రాజేశ్వరి లపై ఆరోపణలు గుప్పించిన గ్రామస్తులు**

**రామడుగు, జనవరి 27(ప్రజా జ్యోతి):** కోరుటపల్లి సమ్మక్క సారలమ్మ జాతర వివాదం రచ్చకెక్కింది. గౌడ సంఘం వర్సెస్ అన్నట్లుగా వివాదం నెలకొన్నది.నేటి నుండి మూడు రోజులపాటు సమ్మక్క సారలమ్మ జాతర రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. ఈ నేపథ్యంలో రామడుగు మండలం కోరుటపల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు స్థల వివాదంపై గ్రామంలో గౌడ కులస్తులకు ఇతర కుల సంఘాలకు వివాదం మొదలైంది. వివరాలలోకి వెళితే కోరుటపల్లి గ్రామంలో సర్వేనెంబర్ లో 217లో 1.08 గుంటల భూమిని గతంలో గీతా పాలిశ్రామికసహకార సంఘానికి ప్రభుత్వం భూమిని కేటాయించింది. కాగా గత కొద్ది రోజుల క్రితం ఇదే స్థలంలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించేందుకు గౌడ కుల సంఘం సభ్యులు ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో వివాదం మొదలవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తదనంతరం ఈ స్థల వివాదంపై స్థానిక తహసిల్దార్ రాజేశ్వరికి స్థల విషయం పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ స్థల విషయం రెవెన్యూ అధికారులు తేల్చే వరకు ఇరు వర్గాలు ఎవరు కూడా ఆ భూముల్లోకి పోవద్దని పోలీసులు సూచించారు. కానీ గౌడ కులస్తులు ఈ స్థలంలోకి వెళ్లి ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి గౌడ కుల సంఘ సభ్యులపై కేసు నమోదు చేశారు. ఈనెల 28 నుండి సమ్మక్క సారలమ్మ జాతరను ఇదే స్థలంలో జరిపించాలని గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గ్రామస్తులతో కలిసి నిర్ణయించారు. కానీ గౌడ కులస్తులు మాత్రం ఈ స్థలం ప్రభుత్వం మాకే కేటాయించిందని ఇందులో జాతరను మేమే నిర్వహిస్తామని తెలపడంతో గౌడ కులస్తులకు ఇతర కులస్తులకు వివాదం మొదలైంది. దీంతో జాతరకు సమయం లేకపోవడంతో మంగళవారం రామడుగు మండల తాసిల్దార్ రాజేశ్వరి వద్దకు గ్రామ సర్పంచ్ మేకల




మహేశ్వరి ప్రభాకర్ యాదవ్, వివిధ కుల సంఘాలు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని పట్టుబట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ లు మాట్లాడుతూ ఇదే స్థలంలో స్థానిక ఎస్సై కే రాజు సీసీ కెమెరాలను మా గ్రామ పంచాయతీ అనుమతి లేకుండ అమర్చి గౌడ కులస్తులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గ్రామంలో అన్ని కుల సంఘాలతో కలిసి గ్రామ కమిటీని ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ స్థలంలో సమ్మక్క సారలమ్మ జాతరను ఏర్పాటు చేసి ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిపేలా చూస్తామని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.. అనంతరం గ్రామంలో తాసిల్దార్ రాజేశ్వరి ఎస్ఐ రాజు వచ్చి ఇరుపక్షాలను పిలిపించి అందరూ కలిసి సమన్వయంగా కలిసి చేసుకోవాలని ఇరుపక్షాలను పిలిచి సమావేశం నిర్వహించారు. కానీ రాత్రి వరకు ఈ సమస్య ఇంకా పరిష్కారం కొలిక్కి రాలేదు.

# హుజూరాబాద్ జిల్లా సాధనకై హోరెత్తిన నిరసన ర్యాలీ

**-పీవీ జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్**



**హుజూరాబాద్ , జనవరి 27, ప్రజా జ్యోతి:** హుజూరాబాద్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్ తో పట్టణంలోని ఉద్యమం మళ్లీ రాజుకుంది. హుజూరాబాద్ జిల్లా సాధన జేఏసీ పిలుపు మేరకు మంగళవారం పట్టణంలో భారీ ర్యాలీ, ఆందోళన నిర్వహించారు. "కెమిస్ట్ – డ్రగిస్ట్ అసోసియేషన్.శ్రీ విగ్నేశ్వర ఆర్ఎంపి, పిఎంపిల అసోసియేషన్" సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి తమ డిమాండ్ ను విన్నవించారు. బస్సు డిపో చౌరస్తాలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. సైదాపూర్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసనకారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ... గత ప్రభుత్వాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూరాబాద్ కంటే జనాభా, వైశాల్యం, భౌగోళిక విస్తీర్ణంలో చిన్నవైన ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించి, అన్ని అర్హతలున్న హుజూరాబాద్ ను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ప్రక్షాళన చేపట్టనున్న నేపథ్యంలో వెంటనే హుజూరాబాద్ ను జిల్లాగా ప్రకటించాలని, ఈ జిల్లాకు భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు పేరు పెట్టాలని (పీవీ జిల్లా) డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పాటు వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై ర్యాలీ ఆందోళన నిర్వహించడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బంది పడటంతో టౌన్ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపి, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ డ్రగిస్ట్ నాయకులు కర్ర పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, ఆర్ఎంపి, పిఎంపీల మండల అధ్యక్షుడు కందగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలకమారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు అడ్డగట్ల కృష్ణమూర్తి, కొలిపాక జగదీష్, మంచికట్ల సదానందం, పిట్ట శ్రీనివాస్, ఇప్పనపల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్దన్, వేల్పుల ప్రభాకర్, వెంకటేష్, తో పాటు పెద్ద సంఖ్యలో ఆర్ఎంపిలు, పిఎంపీలు, కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్,జనవరి 27 (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ వీ నాయకుడు బద్దం ప్రవీణ్ రెడ్డి రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ, పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బద్దం ప్రవీణ్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ఆయన మరింతగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా టీబీజీకేయస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఆర్జీ-3 మరియు ఏపీ డివిజన్ల పరిధిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేయస్) 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో అన్ని గనుల వద్దతో పాటు యూనియన్ కార్యాలయంలో యూనియన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ, 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న 3,400 మందికి ఒకే దఫా ఉద్యోగాలు ఇప్పించిన ఘనత పూర్తిగా టీబీజీకేయస్ యూనియన్‌కే దక్కుతుందని అన్నారు. అలాగే 1998లో అప్పట్లో ఉన్న జాతీయ కార్మిక సంఘాలు రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాలను 2017లో కారుణ్య నియామకాల పేరుతో తిరిగి తీసుకొచ్చిన ఘనత కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, టీబీజీకేయస్ యూనియన్‌కే చెందుతుందని పేర్కొన్నారు. మ్యాచింగ్ గ్రాంట్, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, రెండు అదనపు పీహెచ్‌డీలు, ఉద్యోగుల క్వార్టర్లలో ఉచిత ఏసీ కనెక్షన్లు, ఉద్యోగుల పిల్లలకు కంపెనీ ఆసుపత్రిలో రెండో కాన్పు వంటి సదుపాయాలతో పాటు 70కి పైగా కార్మిక హక్కులను సాధించిన ఘనత టీబీజీకేయస్ యూనియన్‌దేనని సాంబయ్య కొనియాడారు. ప్రస్తుతం గెలిచిన యూనియన్‌గా చెప్పుకుంటున్న ఏఐటీయూసీపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులను డిస్మిస్ చేయడం, 150 మస్టర్లు పూర్తి చేయని కార్మికులకు చార్జ్‌షీట్లు జారీ చేయడం, ఐదేళ్ల ట్రాన్స్?ఫర్ పాలసీ వంటి కొత్త సర్క్యులర్లను తీసుకురావడం ద్వారా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. గత 23--24 సంవత్సరాల్లో వచ్చిన లాభాల నుంచి రూ.2,000 కోట్లు, 2024--25 ఆర్థిక సంవత్సర లాభాల నుంచి రూ.4,000 కోట్లను పక్కకు పెట్టి, ఇప్పటివరకు ఒక్క డంపర్, డోజర్ లేదా కొత్త గని కూడా ప్రారంభించకుండా మొత్తం రూ.6,000 కోట్లను మళ్లించడంపై గెలిచిన యూనియన్ మౌనం వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతోందని విమర్శించారు. రాబోయే యూనియన్ ఎన్నికల్లో టీబీజీకేయస్ యూనియన్?ను గెలిపిస్తే, ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే బలమైన యూనియన్‌గా టీబీజీకేయస్ నిలబడుతుందని సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పింగిలి సంపత్ రెడ్డి, గిటుకు శ్రీనివాస్, అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, చిప్ప సురేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వీరగోని సంతోష్, భోగం పూర్ణాకర్, శ్రీకాంత్ రావు, చంద్రశేఖర్, పోతరాజు రవి, వివి గౌడ్, మాదాసు చంద్రయ్య, తిప్పారపు తేజ కుమార్, పూసాల శేఖర్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, పొన్నం సదానందం, శివశంకర్, రాములు, బుద్ధి ఉదయ్, నరసింహారావు, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వేములవాడ పట్టణం



**వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి).**
వేములవాడ పట్టణం,ఒకటవ వార్డు నుండి బిజెపిలో,ఇనుగల. పెద్దిరెడ్డి,సమక్షంలో,రాజన్నసిరిసిల్ల,జిల్లాబీజేపీ,అధ్యక్షులు,రెడ్డవేణి.గోపి ,చెన్నమనేని.వికాస్బాబు,రేగుల.మల్లికార్జున్,రాపెల్లి.శ్రీధర్,కొన్నల.రఘుపతి,ఆధ్వర్యంలో,మ్యాకల.చిన్నయ్య,దామెర.మహేష్,మ్యాకల.మహేంద్ర,లక్ష్మణ్,శ్రీనివాస్,ప్రశాంత్,రాచర్ల.సునీల్,గుంటి.మధు,చింతలతడేం. జగదీశ్, శివ ప్రసాద్, చిగుళ్ళ.రాజు, జిల్ల. మణి.బీజేపీ పార్టీలోచేరారు.

# రాష్ట్ర వర్క్ బోర్డు చైర్మన్ ను కలిసిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట జనవరి 27 (ప్రజా జ్యోతి):**
గంబి రావు పేటమండల కేంద్రానికి కేంద్ర మైనార్టీ శాఖ వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ,గంభీరావుపేట మండలానికి వచ్చిన కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమానికి వచ్చినటువంటి రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ను కలిసి సన్మానించిన ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్ ,పాతూరు భూపాల్ రెడ్డి, ముక్క శంకర్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రవేణి గూడెంలో ముమ్మరంగా రైతు రిజిస్ట్రేషన్లు

**బీర్ పూర్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల పరిధిలోని చిత్రవేణి గూడెం గ్రామంలో మంగళవారం రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు. స్థానిక వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించేందుకు గాను, రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు నేరుగా పొందేందుకు ఈ డిజిటల్ ఫార్మర్ ఐడి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రైతులు తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్ మరియు గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కాకతీయ కెనాల్‌లో ఒకే రోజు రెండు మృతదేహాలు లభ్యం

**శంకరపట్నం, జనవరి 27 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని కాకతీయ కెనాల్?లో మంగళవారం ఒకే రోజు రెండు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాదుల అనిల్ అనే యువకుడు వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని ఎస్ఆర్ఎస్పీ కాకతీయ కెనాల్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కెనాల్?లో పడిపోయి గల్లంతయ్యాడు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా, మంగళవారం ఆయన మృతదేహం కెనాల్‌లో లభ్యమైంది. అదే రోజు చిగురుమామిడి మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన కక్కెర్ల వివేక్ అనే యువకుడి మృతదేహం కూడా కాకతీయ కెనాల్‌లో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు





సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# లక్ష్మీ నగర్ సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**- సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై చర్యలు**



**రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :**
లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ప్లాట్ లలో సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన చేసి సీసీ రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ ప్లాట్లు (లక్ష్మీ నగర్) అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కలిసి లక్ష్మీ నగర్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ లక్ష్మీ నగర్ కాలనీలో స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఈ నెల 21న బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఈఈ టి. శంకర్, రామగిరి పంచాయతీ రాజ్ శాఖ ఏ.ఈ వరలక్ష్మి, మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిత్య లక్ష్మీ నగర్ ప్లాట్లను సందర్శించి సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లక్ష్మీ నగర్ ఫ్లాట్స్‌లో మొత్తం 650 ఇంటి స్థలాలు ఉండటంతో, కాలనీ మొత్తం పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీ రాజ్ శాఖ ఈఈ టి.శంకర్, ఏఈ వరలక్ష్మిలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లక్ష్మీ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న ఈ చర్యలతో త్వరలోనే కాలనీ అభివృద్ధి వేగవంతం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్?తో పాటు వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ను సన్మానించిన సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్

**గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాల ప్రస్తావన**

**ఎండపల్లి,జనవరి 27,(ప్రజా జ్యోతి) :**
మండల ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించినందుకు గాను, ఎండపల్లి మండల అభివృద్ధి అధికారి (ఎమ్ఎపి)డి.కృపాకర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి పురస్కారానికి ఎంపికై సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా గోడిసెల పేట.గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ మంగళవారం రోజున మండల కేంద్రంలోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రస్తావిస్తూ, గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు,కాగా మండల అభివృద్ధి అధికారి దొండ కృపాకర్ కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం పట్ల మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులుఅభిమానులు,నుండిఅభినందనలువెలువెత్తుతున్నాయి



# జగిత్యాల అభివృద్ధికి 62.5 కోట్ల నిధులు - అసత్య విమర్శలు ప్రజలు నమ్మరు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం**



**జగిత్యాల టౌన్, జనవరి 27, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణం లో మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లో గెలిచి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయి సీనియర్ నాయకులు పని కట్టుకొని విమర్శలు చేస్తున్నారు.జగిత్యాల పట్టణంలో సరై మాస్టర్ ప్లాన్ లేక లేఅవుట్ లేక ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు గత అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణం ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర కనీస రోడ్డు సౌకర్యం కోసం ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేస్తే సీనియర్ నాయకులు దాన్ని పరిశీలించి కల్వర్టులేదని రోడ్డు వెడల్పు సరిగా వేస్తలేరని విమర్శలు చేసి చివరకు అభివృద్ధికి అడ్డంపడ్డారు. ధర్మసముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు కబ్జాకు గురైంది ఎవరి హయంలో అని ప్రజలందరికీ తెలుసు. విమర్శ కోసం కాదు ప్రజలకు వివరణ కోసం చెప్తున్నా అన్నారు.సీనియర్ నాయకులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించి నాపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా,కోరుట్ల మెట్పల్లి ధర్మపురి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇంకా పూర్తి కాలేదు. ఇది రాష్ట్రస్థాయి సమస్య జగిత్యాలలో మాత్రమే పూర్తయి ఇక్కడ ప్రారంభించుకున్నాం.బీట్ బజార్ ప్రాంత రైతులు గంగపుత్రులు,జగిత్యాల రిటైల్ హోల్ సేల్ వ్యాపారస్తులు అందరితో మాట్లాడడం జరిగింది జిల్లా స్థాయి అధికారులతో సైతం మార్కెట్ ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంట్రాక్టర్ కు 9 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. సీనియర్ నాయకులు ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఇష్టారీతిన విమర్శలు చేస్తూ ప్రభుత్వం పై నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తూ వారి హోదాను వారే దిగజార్చుకుంటున్నారు వారి పై నాకు గౌరవం ఉంది.ప్రజలు అన్ని గమనిస్తున్నారు.ఎమ్మెల్యేగా ఉండి యావర్ రోడ్డును 900 మీటర్ల మేర 100 ఫీట్ల వెడల్పు చేయడం జరిగింది , యావర్ రోడ్డు విస్తరణ కు పూర్తిగా కట్టుబడి ఉన్న .అసత్య ప్రచారాలు ఆరోపణలు ప్రజలు నమ్మరు సీనియర్ నాయకులు గతంలో రోడ్ల మంత్రిగా ఉండి అనంతారం బ్రిడ్జికి శంకుస్థాపన చేసి శిలాఫలకం గాలికి వదిలేశారు, పట్టణంలో 14 జోన్ల మార్పు చేయక అనుమతులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారు.ధరూర్ తాటిపల్లి బైపాస్ రోడ్డు రైల్వే గేట్ సమస్య తో 10ఏండ్లు మూతపడింది.రైతు బజార్ పరిస్థితి చెప్పాల్సిన పనిలేదు. గొల్లపల్లి రోడ్డు విస్తరణ చేస్తే దానికి అడ్డం పడ్డారు. పట్టణంలో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మాత్రమే తీసుకువస్తే ధర్నాలు చేసి రైతులను రెచ్చగొట్టి అభివృద్ధికి అడ్డం పడ్డారు. నా కృషితోనే యావర్ రోడ్డు 100 ఫీట్లు జీవో తీసుకురావడం జరిగింది.ఇప్పటి నిర్మాణాలు చూస్తే అర్థమవుతుంది.నూక పల్లి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేసి ఎలాంటి పురోగతి లేకుండా మూలకు పడ్డాయి. కవిత సహకారంతో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు తో నూక పల్లి ఇందిరమ్మ కాలనీకి కొత్త కళ వచ్చింది 34కోట్ల తో మౌలిక సదుపాయాలు కల్పన చేయటం జరిగింది.కవిత ఓటమికి నేను కారణమంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారూ. ఒకరి ఓటమి చూసి సంబరపడే నైజం కాదు నాది .ముఖ్యమంత్రి బిడ్డ ను ఓడించేంత కుతంత్ర వాదిని కాదు. అభివృద్ధి మాత్రమే నా లక్ష్యం.జగిత్యాల అభివృద్ధి పేరిట సొంత లాభం స్వలాభం పొందుతున్నారని విమర్శలు చేస్తున్నారు సీనియర్.సీనియర్ నాయకుల వద్ద వారి దగ్గరి కాంట్రాక్టర్లు అనేకమంది టెండర్లు వేశారు పనులు మాత్రం చేయట్లేదు అలాంటి వారితో పనులు చేసి జగిత్యాల అభివృద్ధికి సహకరించండి. వారు కమిషన్లు ఇస్తే తీసుకుంటే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు.నాకు అన్నివిధాలుగా ఆర్థికంగా మంచిగా ఉన్నా. గత 30 ఏళ్లుగా సాయిరాం కన్స్ట్రక్షన్స్ పనులు చేస్తుంది.కోనసీమ కన్స్ట్రక్షన్స్ వారు ఎన్నో పనులు చేశారు వారు ఎవరి మనిషి అని అందరికీ తెలుసు అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి ధ్యేయంగా విస్తృతంగా సేవ చేయడానికి నాణ్యమైన పనులు చేపట్టడానికి ఎక్కడా లేనివిధంగా 4,500 నిర్మాణం కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న త్వరలోనే ధర్మపురి రోడ్డులో గంగపుత్రుల కోసం స్ట్రీట్ వెండింగ్ జోన్ కింద మున్సిపల్ ద్వారా వారికి షాపులు వేయిస్తాను అన్నారు.జగిత్యాల మున్సిపాలిటీ అవినీతిమయం అని సీనియర్ నాయకులు అంటున్నారు అవినీతి చేసిన అధికారులపై ఏసీబీ దాడులు విజిలెన్స్ దాడులు జరిగి అవినీతి అధికారులు జైలుకు వెళ్లారు. కొందరు సస్పెండ్ అయ్యారు. నేను ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉంటే నాకు అవినీతితో సంబంధం ఉంటే వారు జైలుకు వెళ్లేవారా.నాకు సంబంధం లేదు కనుకనే వారు జైలుకు వెళ్లారు అవినీతి అధికారులు ప్రజలకు తెలుసు కాబట్టే అన్ని వార్డుల్లో మెజార్టీ ఇచ్చారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు పనిచేయడానికి 15 ఫైనాన్స్, జనరల్ ఫండ్ ఉన్నాయి. యూఐడిఎఫ్ స్కీమ్ నిబంధనల ప్రకారం 5 కోట్ల పైన మాత్రమే కాంట్రాక్టర్ లు టెండర్ వేసుకోవచ్చు అని అన్నారు. రాయికల్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి టెండర్ లు ఇంకా ఆన్లైన్లో తెరిచి ఉన్నాయి సీనియర్ నాయకులు మీ దగ్గర వారితో టెండర్ వేయించి ,పనులు పూర్తి చేసి జగిత్యాల అభివృద్ధికి మీవంతుగా కృషి చేయండి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్,దామోదర్ రావు,జిలానీ, దుమాల రాజ్ కుమార్,జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోగిన నగారా

**మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**నేటినుండి నుంచి నామినేషన్లు**

**ఫిబ్రవరి 11న పోలింగ్ -- 13న కౌంటింగ్**

**రాజకీయ వేడి పెంచనున్న మున్సిపల్ సమరం**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ విడుదలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేటి నుండి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. జనవరి 31తో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుంది. ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) నిర్వహించనున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లు,చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులు,జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులు,హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది.నామినేషన్ల ఏర్పాట్లపై కలెక్టర్, పోలీస్ కమిషనర్ పరిశీలనజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నామినేషన్ల స్వీకరణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లను పరిశీలించారు.

**వచ్చే మార్గం -- వెళ్లే మార్గం వేరు: కలెక్టర్ ఆదేశాలు:** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ,అభ్యర్థులు వచ్చే మార్గం, వెళ్లే మార్గం వేరువేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని సూచించారు.

**పటిష్ట పోలీస్ బందోబస్తు:** నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

**రసవత్తరంగా మారనున్న రాజకీయాలు:** మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో వేడి మొదలైంది.కరీంనగర్ కార్పొరేషన్?తో పాటు మున్సిపాలిటీల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్?ఎస్ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల దశ నుంచి ప్రచారం వరకు రాజకీయ సమరం మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.

# ప్రజా సమస్యల గొంతుకకు ప్రతీకగా ప్రజా జ్యోతి

**మేడిపల్లి ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**ఎస్సై శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల**

**మేడిపల్లి జనవరి 27 (ప్రజా జ్యోతి):** ప్రముఖ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా జ్యోతి పత్రిక సమాజంలో జరుగుతున్న సమస్యలను నిస్పాక్షికంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ఆ బాధ్యతను ప్రజాజ్యోతి సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ప్రజా జ్యోతి 2026 క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు పత్రిక భవిష్యత్తులో మరింత ప్రజాహిత కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాత్రికేయులు ఆంజనేయులు,ప్రవీణ్‌రావు,వజ్రలింగం,ప్రేమ్,రమేష్,అనిల్,వేణు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొన్న

# విద్యార్థులను అభినందించిన జిల్లావిద్యాశాఖ అధికారి రాము

**జగిత్యాల టౌన్,జనవరి 27,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడమీ కి చెందిన 8 మంది స్కౌట్స్ విద్యార్థులు 26 జనవరి న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ పరేడ్?లో విజయవంతంగా పాల్గొని తమ క్రమశిక్షణ, దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి రాము రాష్ట్ర స్థాయి పరేడ్‌లో పాల్గొన్నస్కౌట్స్‌ను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని ప్రశంసించారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ విద్యార్థులు ముందుండటం అభినందనీయమని విద్య శాఖ అధికారి అన్నారు జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయి లో, జాతీయ స్థాయిలో రాణించడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అని అన్నారు అదే విధంగా జగిత్యాల జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ని బలోపేతం చేస్తున్నందుకు జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్, జ్యోతి పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యూ అధ్యక్ష కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి , ఆనందరావు ,డి ఓ సి వెంకటేశ్వర్లు, వినోద్ గౌడ్, శ్రీధర్ రావు , మౌనిక రావు అజిత, స్కౌట్ మాస్టర్ భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ఆహుతికి నష్ట పోయిన కమలాకర్ కు భారతి పాఠశాల, సరస్వతి దేవి ఆలయం వారు ఆపన్న హస్తం

-నాలుగు లక్షల రూపాయల విలువగల వస్తువులు అగ్ని కి ఆహుతి

-భారతి పాఠశాల,సరస్వతి దేవి ఆలయం వారిచే చిరు సహాయం

-పేదవాడి పొట్ట మీద కొట్టిన అగ్ని-మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ దన సహాయం

**జగిత్యాల, రూరల్ జనవరి 27,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణానికి అతి సమీపంలో గల రెండు పడకల గదుల నివాస ప్రాంతంలో 24 జనవరి శనివారంరోజున రాత్రి సుమారు 10 గం ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదం ఒక సామాన్య కుటుంబ జీవనాధారాన్ని నిలువునా కూల్చివేసింది. పాలికా కమలాకర్ కుటుంభం రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్తుల్లో ఉన్న వ్యక్తి, తన కుటుంబ పోషణ కోసం తన వద్ద డబ్బు లేకపోయినా తన అనుకున్న వారి వద్ద అప్పులు తెచ్చి ఎన్నో ఆశలతో కిరాణా దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. అయితే తను కన్న కలలు అన్ని ఆశలన్నీ అగ్ని ప్రమాదం సంభవించడంతో కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన సరుకులు, సామగ్రిపూర్తిగా దగ్ధమై ఆ ప్రాంతంలో విషాద ఛాయలు నింపాయి. సమాచారం అందుకున్న పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ దుర్ఘటనతో కమలాకర్ కుటుంబం తమకున్న ఏకైక ఉపాధి మార్గాన్ని కోల్పోయి, తీర్చాల్సిన అప్పుల ఊబిలో కూరుకుపోయి బాధతో దిక్కు తోచని పరిస్థితి లో వుండటాని చూసి ఆ కుటుంబాన్ని చూసిన స్థానికులు చలించిపోయారు ఈ క్రమంలో భారతి ప్రాథమికోన్నత పాఠశాల యాజమాన్యం గొప్ప మనసుతో ముందుకు వచ్చి, తక్షణ సాయంగా మూడు వేల నూట పది రూపాయల నగదును అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.అలాగే ఈలా జరిగిన విషయాన్ని తెలుసుకున్న



స్థానిక నూకపెల్లి సరస్వతి దేవి ఆలయం వారు ఆదివారం రోజున విచ్చేసి అక్కడి పరిస్థితులు చూసి చలించి వారి ఆలయం తరుపున కొంత దన సహాయాన్నిఅందించారు , అప్పుడు అక్కడే ఉన్న మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ స్పందించి కొంత దన సహాయాన్ని కమలాకర్ కు అందించారు ఒకవైపు భారమైన అప్పులు, మరోవైపు కాలిపోయిన దుకాణం కమలాకర్ బతుకును అగమ్యగోచరంగా మార్చాయి. ప్రభుత్వం మరియు దాతలు స్పందించి తక్షణమే ఈ బాధితుడిని ఆదుకొని, ఆ కుటుంబం తిరిగి నిలదొక్కుకునేలా చేయూతనివ్వాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకుభద్రతా ఏర్పాట్ల పరిశీలన

- కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), జనవరి 27:** మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2026 సందర్భంగా ఈ నెల 28 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరగనున్నట్లు అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ద్వారా నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు.నామినేషన్ ప్రక్రియ సందర్భంగా భద్రతా దృష్ట్యా మంగళవారం మున్సిపల్ కార్యాలయాన్ని సీఐ ప్రవీణ్, ఎస్ఐ లక్ష్మణ్‌రావు సందర్శించి ఏర్పాట్లపై కమిషనర్?తో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు సాగర్ రోడ్ వైపు నుంచి మాత్రమే మున్సిపల్ కార్యాలయానికి రావాలని సూచించారు. కార్యాలయం నుంచి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.అలాగే నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని



తెలిపారు. నామినేషన్ల స్వీకరణ స్థలం మున్సిపల్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.వార్డుల వారీగా నామినేషన్ల స్వీకరణ ఇలా ఉంటుంది-రూమ్ నెం.1లో వార్డ్ 1 నుంచి 12 వరకు,రూమ్ నెం.2లో వార్డ్ 13 నుంచి 24 వరకు,రూమ్ నెం.3లో వార్డ్ 25 నుంచి 36 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని కమిషనర్ వివరించారు.నామినేషన్ ప్రక్రియను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు.

# టీవీ , ఫోన్ కు దూరంగా పుస్తకాలకు దగ్గరగా తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

**సిరిసిల్ల జనవరి 27( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్ల పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కోసం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసి తల్లిదండ్రులతో ముక్కిటించారు .విద్యార్థులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాస్ లకు తప్పనిసరిగా హాజరుకావాలని ఇంటి వద్ద సెల్ఫోన్ ,టీవీని ఎక్కువ ఉపయోగించవద్దని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .ఈసారి పదో తరగతి





పరీక్షలకు ప్రతి పరీక్షకు మధ్యలో మూడు నాలుగు రోజుల సమయం ఉందని ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన రిజల్ట్స్ సాధించడం కోసం తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు. అనంతరము 10వ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి ప్రతిభను పరీక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ ,టి రవీందర్ ,వీ రవీందర్ ,తిరుపతి ,దేవిద్సన్ ,ప్రభాకర్, రాజేశం, రమాదేవి, విజయ, రాధిక ,నిరోషా విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్కపేటలో మద్యపాన నిషేదం

**జీపీ పాలకవర్గం తీర్మానం**

**కోనరావుపేట:జనవరి.27(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో మద్యపానం నిషేధించినట్లు గ్రామపంచాయతీపాలకవర్గం తీర్మానం చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో ఏకగ్రీవతీర్మాణం చేసినట్లు తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయించినవారికిరూ.50వేల జరిమానా విధించనున్నట్లుపేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యం నిషేదం తీర్మాణం చేయడంపట్ల గ్రామస్తులుహర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లో బారీ చేరికలు

**పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయరమణరావు కార్యక్రమాలు**



**పెద్దపల్లి ప్రతినిధి , జనవరి 27, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పట్టణంలోని 1వ వార్డు బందంపల్లి బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్, ప్రసాద్, కడారి తిరుపతి, దామోదరి శ్రీనివాస్, కొలకాని రవి, నక్క శంకర్, చిట్టవేన మహేష్‌తో పాటు మరో 20 మంది నాయకులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే పలువురు నేతలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే:**అనంతరం పట్టణంలోని 21వ వార్డు శాంతినగర్‌లో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అదనపు సామర్థ్య ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎస్?ఎస్ 137/100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను 160 కేవీఏగా సామర్థ్యం పెంచి విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. శాంతినగర్ కాలనీవాసుల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఏడీఈ, ఏఈలు, మాజీ కౌన్సిలర్లు, శాంతినగర్ కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తంతో సాగుకు దిశానిర్దేశం

**కొడిమ్యాల,జనవరి27, (ప్రజాజ్యోతి):**మండలంలోనికొడిమ్యాల,పూడూర ు,తిర్మలాపూర్ రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం



నిర్వ హించారు.జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తిర్మలాపూర్ రైతు వేదికలో పాల్గొని చిరుధాన్యాల సాగు,యూరియా వినియోగం,తేనెటీగల పెంపకం,పశుగ్రాస ఉత్పత్తి తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామంలో పసుపు,నువ్వులు,వరి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారిజ్యోతి,ప్రజాప్రతినిధులు,వ్యవసాయఅధికారులు,రైతు లు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో బిజెపి సంకల్ప బైకు యాత్ర

**-ఆబాది శివాలయం నుండి రామన్నపల్లి వరకు బైకు ర్యాలీ-బిజెపితోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం**

**-కాంగ్రెస్ , బిఆర్ఎస్ లను ఎన్నికల్లో తరిమి కొట్టాలి-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జనవరి27 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆబాది శివాలయం నుండి రామన్నపల్లి వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీం లలో చేర్చిందని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రూ.6.5 కోట్ల కెలో ఇండియా నిధులతో నాలుగు లైన్ల అత్యాధునిక సింథటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, జమ్మికుంట కే తలమానికంగా మారనుందన్నారు. ప్రపంచ అథ్లెటిక్ ప్రమాణాలతో రూపొందునున్న ఈ ట్రాక్ ఉత్తర తెలంగాణ క్రీడాకారులకు ఓ వరం లాంటిదని, ఇక్కడ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తుందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జమ్మికుంటను మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని , రైల్వే స్టేషన్ ను , పట్టణాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో, కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్ , కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, జమ్మికుంట మున్సిపల్ ఇంచార్జి గోలి మసూద్ రెడ్డి, జడ్పీ ఛైర్పర్సన్ కనుమల్ల విజయ - గణపతి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, సర్పంచులు కావిడి కుమార్ స్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, పుప్పాల రాజారం, మాజీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ షఫీ, వెయ్యి మందిబీజేపీ కార్యకర్తలు బైకు ర్యాలీలో పాల్గొన్నారు.



# పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కొలిపక శ్రీనివాస్

**'సింహం' గుర్తుతో పోటీ -- కల్వకుంట్ల కవిత ప్రకటన**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 27, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కొలిపక శ్రీనివాస్‌ను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కొలిపక శ్రీనివాస్?కు 'సింహం' గుర్తును కేటాయిస్తూ పార్టీ తరఫున బరిలోకి దింపుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచే నాయకుడు కొలిపక శ్రీనివాస్ అని పేర్కొన్నారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన వ్యక్తిగా మున్సిపల్ పాలనలో పారదర్శకత, సమానత్వం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లగల సామర్థ్యం ఆయనకు ఉందని తెలిపారు. తెలంగాణ జాగృతి సిద్ధాంతాలు, లక్ష్యాలకు అనుగుణంగా 'సింహం' గుర్తుపై పోటీ చేస్తున్న శ్రీనివాస్‌ను పెద్దపల్లి ప్రజలు ఘన విజయం దిశగా నడిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో మార్పు, ప్రజాపాలన, అభివృద్ధి కోసం తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 'సింహం' గుర్తు ప్రజల నమ్మకానికి ప్రతీకగా నిలవనుందని చెప్పారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళల భద్రత వంటి అంశాలపై కొలిపక శ్రీనివాస్ నాయకత్వంలో బలమైన ప్రజాపాలన ఏర్పాటు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపక సంపత్, గంగుల సతీష్, సంతోష్, నరేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

**రూ.2 వేల జరిమానా విధింపు -- కోర్టు తీర్పు**

**ఎన్టీపీసీ, జనవరి 27 (ప్రజాజ్యోతి):** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన హత్యాయత్నం కేసులో నేరం రుజువైన నిందితుడికి కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 22 జూలై 2018న డబ్బుల లావాదేవీల విషయంలో జరిగిన గొడవలో కోహినూర్ దక్షిణామూర్తి (తండ్రి పాండురంగ, నివాసం--మందమర్రి పెట్రోల్ బంక్ సమీపం) దసుకుంట్ల కుమారస్వామి ఏ వరిగేష్?ను చంపాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేయడంతో బాధితుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై అప్పటి మందమర్రి ఎస్సై పి. సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చార్జ్?షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన మంచిర్యాల సీనియర్ సివిల్ జడ్జి ఏ. నిర్మల నేరం రుజువైనట్లు నిర్ధారించి మంగళవారం నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. ఈ కేసులో నేరం రుజువుకావడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంది రవీందర్ కీలక పాత్ర పోషించారు. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్ పర్యవేక్షణలో మందమర్రి సీఐ పి. రమేష్, ఎస్?ఐ జి. నరేష్, కోర్టు కానిస్టేబుల్ ఇ. సురేందర్, లైజన్ అధికారులు సి. హెచ్. వెంకటేశ్వర్లు తదితరులు సమర్థవంతంగా సహకరించారు. ఈ సందర్భంగా రామగుండం డీఐజీ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

# గుండి జాతరను పరిశీలించిన డిపిఓ



**రామడుగు, జనవరి 27 (ప్రజా జ్యోతి):** రామడుగు మండలంలోని గుండి గ్రామంలో రేపటి నుండి ప్రారంభం కానున్న సమ్మక్క జాతర ఏర్పాట్లను మండల పంచాయతీ అధికారి వనం జగదీశ్వర్ పరిశీలించారు. మండలంలో ప్రసిద్ధి చెందిన గుండి సమ్మక్కజాతరవిశేషాలనుగ్రామస్థులను,అడిగితెలుసుకున్నారు. అనంతరం వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పారిశుధ్య పనులను,జంపన్న వాగును పరిశీలించి లైటింగ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం తాగు నీటి సదుపాయం,తదితర అంశాలను అడిగారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రావణ్ కుమార్,గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం, పంచాయతి కార్యదర్శి సార్ల శ్రీనివాస్ వార్డు సభ్యులు, గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామస్థులు,రామస్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మద్దుల గోపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించిన వివేకానంద యూత్ సభ్యులు



**ఎండపల్లి, జనవరి 27, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగాయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి అన్ని విధాలుగా ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి నీ మంగళవారం రోజున కరీంనగర్ లోని వారి స్వగృహంలో ఎండపల్లి వివేకానంద యూత్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

**-నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**-హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఎన్నికల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి - 27:** రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా అధికారులు అందరూ ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ జిల్లా సమీకృత కార్యాలయం నుంచి మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగులు, చిత్ర పటాలు, శిలాఫలకాలు మూసివేయాలని సూచించారు. బస్ స్టాండ్, ఇతర ప్రభుత్వ ఆస్తుల వద్ద ఏమీ ఉండవద్దని, మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లు, జిపిఓలు లతో వెంటనే ఈ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. ఆయా మున్సిపాలిటీలోని నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, దానిలోని సిబ్బందికి నామినేషన్ పై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో ఫ్లెక్సీలు, సీసీ కెమెరాలు, గడియారం ఉండాలని బుధవారం ఉదయం నామినేషన్ సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని ఆదేశించారు. నామినేషన్లు దాఖలు చేసి అభ్యర్థులు కచ్చితంగా నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్ ఇతర పత్రాలు సమర్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల కు 100 మీటర్ల వరకు అభ్యర్థులకు సంబంధించిన రెండు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికే అనుమతి ఉంటుందని వెల్లడించారు. నిబంధనలకు అనుగుణంగా రిటర్నింగ్ ఆఫీసర్లు ముందుకు వెళ్లాలని సూచించారు నామినేషన్లకు సంబంధించి ప్రతి రోజు రాష్ట్ర ఎన్నికల సంఘం సంఘానికి ఆన్లైన్లో పంపించాలని, ప్రతి నామినేషన్ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అదనపు ఎస్పీ చంద్రయ్య సిరిసిల్ల వేములవాడ అదవులు వెంకటేశ్వర్లు రాధాబాయి మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ లో ఫైల్ అయ్యానని మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**కాకతీయ కెనాల్ లో మృతదేహం లభ్యం**

**చిగురుమామిడి (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంనవాబుపేట్ గ్రామానికి చెందిన యువకుడు కక్కెర్ల వివేక్ శనివారం కనబడకుండా పోయి మంగళవారం నాడు కేశవపట్నం నీటి కెనాల్ లో శవమై లభించాడు .మృతుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ లో నీ వాగేశ్వరి డిగ్రీ కాలేజీ లో చదువుకుంటున్నాడు పరీక్షలు ఉన్నాయని హాల్ టికెట్ తెచ్చుకుంటాను అని తల్లికి చెప్పి 24-01-2026 నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంట్లో నుండి కరీంనగర్ వెళ్ళినాడు. తల్లి అదే రోజు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో లో ఎక్కడున్నావ్ అని సమాచారం తెలుసుకునేందుకు కాల్ చేయగా తాను చిగురుమామిడి లో ఉన్నట్టు సమాచారం ఇచ్చాడు . తరువాత వివేక్ ఫోన్ స్విచ్ ఆఫ్ అవ్వడం ఎంత చేసిన కలవకపోవడం ఆచూకీ లభ్యం కాకపోవడం తొ తెలిసిన యువకుని మిత్రులకి సంప్రదించగా ఎవరు కూడా తమకు తెలియదని సమాధానం చెప్పడం జరిగింది .దానితో భయభ్రాంతులకు గురి అయిన తల్లి సోమవారం 26-01-2026 నాడు చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ లో తన కుమారుడు గత మూడు రోజులుగా కనబడటం లేదు ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వస్తుంది అని తనకు ఆందోళనగా ఉంది అని తన మిత్రులకి తెలిసిన బందువులని అడిగినా తన కొడుకు ఆచూకీ లభించలేదని దానితో ఆందోళనతో వివరాలు తెలిపి పోలీసు స్టేషను లో పిర్యాదు చేయడం జరిగింది . ఇది ఇలా ఉండగా కేశవపట్నం నీటి కెనాల్ లో మంగళవారం ఉదయం యువకుడు శవంగా లభించడం జరిగింది అని సైదాపూర్ పోలీసు స్టేషన్ నుండి సమాచారం రావడం తో ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి ఒక్కగానొక్క కొడుకు ఎంతో ప్రేమ గా సాదుకుంటే వృద్ధాప్యం లో ఆసరాగా ఉంటాడు అని ఆశపడితే వివేక్ ఆత్మ హత్య చేసుకోడం తొ గ్రామ ప్రజలు దిగ్భ్రాంతికి లోనూ అవ్వడం జరిగింది. అందరితో కలిసి మెలిసి ఉండే వివేక్ జీవితం లో ఉద్యోగం సంపాదించి తల్లిని బాగ చూసుకుంటాడు అని ఆశలు పెట్టుకున్న తల్లికి పుట్టెడు శోకం మిగిలింది . ఆ కన్నతల్లి ఏడుపులు పలువురిని కంటతడి పెట్టించింది ఇది ఇలా ఉండగా యువకుడి ఆత్మహత్యకి గల కారణాలు యువకుడు డిగ్రీ లో పెయిల్ అయ్యిడాని కొన్ని సబ్జెక్ట్ లు పాస్ కాలేదు ఆ సబ్జెక్ట్ లో మళ్ళీ పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ కోస్ కరీంనగర్ వెళ్ళాడని పెయిల్ అయ్యానని కొన్ని నెలలుగా మనస్తాపానికి గురి అవుతూ ఆ విషయం తల్లికి చెప్పే ధైర్యం లేక ఒక్కడే భాద పడే వాడని తనలో తానే మధనపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసింది.

# ముస్తాబాద్ మండలంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలపై సమావేశం



**ముస్తాబాద్, జనవరి 27 ( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి శ్రీ నిమ్మ రాజిరెడ్డి , ఎంపీడీవో శ్రీ లచ్చాలు పాల్గొని వివరాలను వెల్లడించారు. ఈ నెల జనవరి 30, 31 తేదీలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న క్రీడాకారులకు మాత్రమే పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. జనవరి 30న బాలికల పోటీలు, జనవరి 31న బాలుర పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడా పోటీలకు వేదికగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నామాపూర్ ను నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల పీఈటీలు అనిల్, రాజశేఖర్, పరశరాములు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు అధిక ప్రాధాన్యం కల్పించాలి

**కేటీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన స్వామి వివేక్ పటేల్**



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 27 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఎక్కువ స్థానాలు కేటాయించాలని జాతీయ బీసీ నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసిన ఆయన, పెద్దపల్లి మున్సిపాలిటీలో బీసీ జనాభా అధికంగా ఉన్న దృష్ట్యా బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లాలో బీసీలు అత్యధికంగా గెలిచిన విషయాన్ని ఆయన కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. జనరల్ స్థానాల్లో కూడా బీసీలకు అవకాశం కల్పిస్తే పెద్దపల్లి జిల్లాలోని మున్సిపాలిటీలను బీఆర్ఎస్ పార్టీ సులభంగా కైవసం చేసుకోవచ్చని సూచించారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన కేటీఆర్, బీసీలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని, రామగుండం కార్పొరేషన్‌తో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో ఎక్కువ స్థానాలు బీసీలకు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారని స్వామి వివేక్ పటేల్ తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా, సమన్వయంతో పనిచేసి మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి పెద్దపల్లి జిల్లాలోని మున్సిపాలిటీలపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**దరఖాస్తులకు ఆహ్వానం**

**జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి నరేష్‌కుమార్ నాయుడు**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 27 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి. నరేష్?కుమార్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అకౌంట్ అసిస్టెంట్ (టాలి), ఫైర్ అండ్ సేఫ్టీ, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణకు ముస్లిం, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి, వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 3, 2026లోపు పెద్దపల్లి కలెక్టరేట్?లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం, మొదటి అంతస్తు, గది నెం. 232లో సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 08728--222266 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని నరేష్‌కుమార్ నాయుడు తెలిపారు.

# జాతరకు 4వేలు విరాళం

**ధర్మారం జనవరి 27(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కోసం ధర్మారం గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారు రూ.4,000 విరాళాన్ని జాతర కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నారా ప్రేమ్ సాగర్, వైస్ చైర్మన్ కల్వల రవి, కోశాధికారి తుమ్మల తిరుపతి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అమలులోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జనవరి- 27 (ప్రజాజ్యోతి):** ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీడీఎంఏ సెక్రటరీ శ్రీదేవి తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పి ఓ లు, ఎ పి ఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పి ఓ లు, ఓ పి ఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్, ఎన్నికల అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, అన్సర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

### పరశురాంపల్లి సర్పంచ్ ను సన్మానించిన డీఈఓ రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:** గణపురం మండలంలోని పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ ను మంగళవారం డీఈఓ కార్యాలయంలో డిఈవో రాజేందర్ మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో సేవలు అందిస్తూ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా డీఈఓ ను సర్పంచ్ సాంబయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# సేవలోనే పరమార్థం..పేదల కోసమే నా పయనం

**-ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - డా. మార్షల్ దుర్గం నగేష్**







**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి ), జనవరి 27 :** "పరోపకారార్థం ఇదం శరీరం" అనే మహావాక్యాన్ని తన జీవిత సిద్ధాంతంగా మలచుకున్న వ్యక్తి డా. మార్షల్ దుర్గం నగేష్. సమాజంలో బాధల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ఆత్మసంతృప్తి అని ఆయన స్పష్టం చేస్తున్నారు. సమతా ఫౌండేషన్ చైర్మన్?గా, సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రజాసేవను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఆయన ప్రస్థానం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన శ్వాస ఉన్నంత వరకు అలుపెరుగని పోరాటం చేస్తానని ఆయన ప్రకటించారు. ఎన్టీపీసీలో మంగళవారం జరిగిన సమావేశంలో తన సేవా ప్రస్థానాన్ని వివరిస్తూ -- పదవులు, అధికారాలు కాకుండా సేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు. **కష్టకాలంలో కొండంత అండ:** కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సమాజం భయాందోళనలో ఉన్న సమయంలో నగేష్ ముందుకొచ్చారు. ప్రాణాలకు తెగించి ఇంటింటికీ నిత్యావసరాలు, మెడికల్ కిట్లు పంపిణీ చేయడమే కాకుండా, కరోనాతో మృతి చెందిన వారి అంత్యక్రియలను కూడా నిర్వహించారు. "ఆ సమయంలో సహాయం అందించడమే నా జీవితంలో పొందిన గొప్ప సంతృప్తి" అని ఆయన పేర్కొన్నారు. **సొంత నిధులతో మౌలిక వసతులు:** ఎలాంటి ప్రభుత్వ పదవిలో లేకపోయినా ప్రజల కష్టాలే తనకు మార్గదర్శకమని చెప్పారు.- **లైబ్రరీ ఏర్పాటు: 33వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సొంత నిధులతో సమతా లైబ్రరీని ఏర్పాటు చేసి విద్యార్థులకు జ్ఞానద్వారం తెరిచారు.- విద్యా సేవ:** ప్రభుత్వ పాఠశాలల్లో **మౌలిక వసతులు కల్పించి, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేస్తున్నారు.- కల్యాణ కానుక:** నిరుపేద **యువతుల వివాహాలకు తాళిబొట్టు, పెళ్లి సామగ్రి అందించి మేనమామగా అండగా నిలుస్తున్నారు. ప్రజాసేవే పరమావధి:** "ఎదుటివారి కళ్లలో ఆనందం చూడటమే నాకు దక్కే అసలైన బహుమతి" అని నగేష్ భావించారు. భవిష్యత్తులో సమతా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని, పేదల కన్నీళ్లు తుడవడమే తన జీవిత ధ్యేయమని ఈ సందర్భంగా ప్రకటించారు. స్వార్థం లేని సేవ, పదవులకతీతమైన ప్రజాభిమానం, నిబద్ధతతో కూడిన పోరాటం... ఇవే డా. మార్షల్ దుర్గం నగేష్ సేవా ప్రయాణానికి నిలువెత్తు నిదర్శనాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## అల్ఫోర్స్ విద్యార్థులకు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు

**కరీంనగర్ టౌన్,జనవరి27( ప్రజాజ్యోతి):** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో బంగారు పతకాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఇంగ్లీష్ భాషపై పట్టు ఎంతో అవసరమని అన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కఠోరమైన సాధనతో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. కేవలం భాషా నైపుణ్యాలతోనే ఎంతో మంది కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. ఇటీవల ఎస్ఓఎఫ్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లోసైదా ఝూన్ జహాన్ (5వ తరగతి),సిహెచ్ ప్రజ్ఞసాయి, పి. శాన్వి, ఎస్.




విశాల్ (6వ తరగతి),ఆయేషా, ఏ. అక్షయగ్న రెడ్డి, మొహమ్మద్ అబ్దుల్ అర్హమ్ (7వ తరగతి),సిహెచ్ విగ్నేష్, పి. శృతి సాగర్ (8వ తరగతి)విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. విజేత విద్యార్థులకు డా. నరేందర్ రెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ పోస్టర్ ఆవిష్కరణ

**ధర్మారం జనవరి 27(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని బొట్లవనపర్తి బుచ్చయ్యపల్లి గ్రామాలలో ఈనెల 28నుండి 31వ తేదీ వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను రెండు గ్రామాలకు చెందిన జాతర



కమిటీ సభ్యులు మంగళవారం కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మవార్ల జాతరకు సంబంధించి పోస్టర్ ను మాజీ మంత్రి ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఆకారి సత్యం, బొట్లవనపర్తి మాజీ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రామయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మోర కొమురయ్య, వార్డు సభ్యులు రెడపాక లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు రెడపాక పోషయ్య,సమ్మక్క సారలమ్మ కమిటీ మాజీ చైర్మన్ ఆకారి అంజయ్య, ఆకారి రాజిరెడ్డి,రెడపాక నర్సయ్య పాల్గొన్నారు.

# యువత కోసం యువ మండల్ వికాస్ అభియాన్




ధర్మారం జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):
గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ పెద్దపల్లి,యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వారి ఆధ్వర్యంలో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమాన్ని 5 రోజులలో 50 గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మారం ఎంపీడీఓ ఆవరణలో యువజన నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా డివైఓ వెంకట రాంబాబు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు.ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, వారిని 'మై భారత్ కరీంనగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ రేషవేణి మహేష్ యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రేషవేణి సిద్ధార్థ,ఉపాధ్యక్షులు రాహుల్ ,కార్యదర్శి సోను రిషి ఆదర్శ్,రాకేష్ ఇర్ఫాన్ నితిన్ యువజన సంఘాల నాయకులు ధీరజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# యాకంభ్రం కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి

ఫౌండేషన్ ఆధ్వర్యంలో50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ అలాగే వంగ బంధాల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం నూనె క్యాను ను 2వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పరుపాటి రవీందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గబ్బేట కొమురయ్య, కోలా సంపత్, సంకినేని



ఎల్లస్వామి, శివమణి, ఐత రవి స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన

### -మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్

నర్సంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి) :
నర్సంపేట భారతీయ జనతా పార్టీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్ తో పాటు టీడీపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బూరగొని సారయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి భారతి-రమేష్, గంధం నరేందర్,10వ వార్డు



అధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలు బలోపేతం

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### ఒకటవ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు

గణపురం ప్రజాజ్యోతి జనవరి 27 :
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాలు బలోపేతమయ్యాయని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఆదిముల్ల దేవకమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లులు ,గర్భిణులు అంగన్వాడి



కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి తీసుకురావాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లులు గర్భిణులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ



టేకుమట్ల జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్:
టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో ఉన్న 2026 క్యాలెండర్ ను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గం రమేష్ ఆధ్వర్యంలో ముద్రింప చేయబడిన విద్యార్థుల క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ వంగ మమత శ్రీధర్ గౌడ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించినారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే చిత్రాలతో రూపొందించివిద్యార్థులసృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా రూపొందించిన ఈ క్యాలెండర్ ఎంతో అభినందనీయమని తెలిపారు.అలాగే భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు అవసరమైన తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జడ్.పి.హెచ్.ఎస్ రాఘవరెడ్డిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిజిగిరి హరికృష్ణ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ,అంగన్వాడీ ఉపాధ్యాయులు వనమాల,నిర్మల మరియు ఆయాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్ గుమ్మడి నిర్మల,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ కుటుంబాన్ని పరామర్శించిన

### సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్

నల్లబెల్లి, జనవరి 27(ప్రజాజ్యోతి):నల్లబెల్లి గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్గా పనిచేస్తున్న గజ్జి స్వప్న బావ యాకోబు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు వార్డు సభ్యులు మంగళవారం మృతుడి



నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.యాకోబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. యాకోబు మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, విచారకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, మానవతా దృక్పథంతో తక్షణ సహాయంగా 1క్వింటా బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పరికి రమ కోర్నెలు, కనకం నవీన్, ముస్కే చైతన్య భరత్, సామల లలిత రాజు, పెద్దబోయిన రాజన్న, బుస రాజేశ్వరి లచ్చన్న, పిట్టల సంధ్యారాణి ప్రవీణ్, దండు ప్రవాని నరేష్, నాగెల్లి అనిల్, మాసంపల్లి అఖిల్, మామిడి వేణు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాజేందర్

గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:
గణపురం మండల కేంద్రానికి చెందిన రేపాక రాజేందర్ తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు రాజేందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో కాలంగా వడ్డెర సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాజేందర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. నా



ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలు మల్లుకు వడ్డెర కుటుంబ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.